# ప్రియమైన భూమాత

అవ్వైయ్యార్

బొమ్మలు వేసింది మురళీ నాగపూజ

తమిళం నుంచి ఇంగ్లీష్ లోకి
అనువాదం చేసినవారు గీత
ధర్మరాజన్




కథ ప్రచుచరించిన 300m థింక్ బుక్ నుంచి




ప్రియమైన భూమి!



పచ్చని నేల
లేదంటే అడవి



ఎత్తైన కొండ
లేదంటే లోయ



నువ్వు మమ్మల్ని
జాగ్రత్తగా చూసుకుంటావు



అప్పుడు మేం నిన్ను జాగ్రత్తగా
చూసుకుంటాం!



ప్రియమైన భూమాత,
నువ్వు కలకాలం వర్ధిల్లుతావు!

# ఆఅచఆసా

## 1 ఆలోచించు

ఒక ప్రముఖ రచయిత ఏం చెప్పారంటే, "అందరూ చదివే పుస్తకాలే నువ్వూ చదివితే, నువ్వు కూడా అందరిలాగే ఆలోచిస్తావు." అది నిజమేనా?

## 2 అడుగు

అవ్వయ్యార్ రాసిన 25 పదాల పద్యం నుంచి కొత్తగా ఏమైనా నేర్చుకున్నావా?  అవ్వయ్యార్ పద్య సారాంశంలో ప్రత్యేకత ఏమిటి?

## 3 చర్చించు

మనకు ఎంతో ఇష్టమైన నేల తల్లి సంతోషించడానికి ఒక పని చేయాలంటే, మీరు ఏం చేస్తారు?

## 4 ఆచరించు

మొక్కలు నేల తల్లి పిల్లలు. పచ్చని తన బిడ్డల సహాయంతో భూమాత మనల్ని కాపాడుతోంది.
మనం ఒక మొక్కను పెంచుతూ, భూమాతకు 'థాంక్యూ' చెప్పగలమా?

## 5 సాధించు

అవ్వయ్యార్ రాసిన మరొక పద్యం:
ఈ భూమి మీద
దయ కలిగిన ఒక చిన్నారి ఉంటే,
ఆమె వల్లే అందరూ
వర్షాన్ని పొందుతారు.

అందరి కోసం  వర్షాన్ని తీసుకొచ్చే
ఆ చిన్నారి మీరే అవ్వగలరా?

దయతో ఉండటానికి
సులభమైన
మార్గాలు ఏమిటో
తర్వాత పేజీలో
చూడండి!

# దయతో ఉండటానికి 9 మార్గాలు

నేను దయతో ఉండటానికి....

సహాయం చేస్తాను

ఇతరుల్ని సంతోషపెడతాను

ఇతరులకు మంచి విషయాలు చెబుతాను

నా స్నేహితుల్ని ప్రోత్సహిస్తాను


ఇతరుల్ని జాగ్రత్తగా చూసుకుంటాను

మర్యాదగా ప్రవర్తిస్తాను

ఎదుటివారు మాట్లాడుతుంటే శ్రద్ధగా వింటాను

నవ్వుతూ ఉంటాను

బాధ్యతలు స్వీకరిస్తాను, పంచుకుంటాను.




# చదవండి!
# అర్థం చేసుకోండి!
# చర్చించండి!

## చాలా కాలం క్రితం...

•దాదాపు 2,500 సంవత్సరాల క్రితం మొత్తం దక్షిణ భారతదేశాన్ని తమిళకం అనేవారు.
•తమిళకాన్ని గొప్ప, తెలివైన రాజులు పాలించారు.
•ఆ రాజులు నాట్యం, సంగీతం, సాహిత్యం, లలిత కళల్ని ప్రేమించేవారు.
•వారు అనేకమంది కవులను ఆహ్వానించి వారి పాటలు, పద్యాలు అందరికీ చెప్పమని కోరేవారు.

## 400 మంది కవులు పాడినప్పుడు..

•మూడు సంగమాలు ఉండేవని చరిత్రకారులు చెబుతున్నారు.
•గొప్పగొప్ప కవులందరూ ఒక చోటకు చేరడాన్నే సంగమాలు అంటారు.
•ఈ సంగమ యుగంలో దాదాపు 400 మంది కవులు తమిళ పద్యాలు రాశారు.
•చాలా మంది కవులను, రాజులు సలహాల కోసం ఆహ్వానించేవారు.



అప్పట్లో అవ్వయ్యార్ అనే కవయిత్రి ఉండేవారు...

•అవ్వయ్యార్ తెలివైన, పెద్ధ వయస్సు మహిళ.
•ఆమె కవి.
•తన మాట వినే ఎందరో రాజులు, సామాన్య ప్రజలకు ఆమె సలహాలు ఇచ్చారు.
•అవ్వయ్యార్ 2300 సంవత్సరాల క్రితం నివసించారని కొందరు చెబుతారు.
•అవ్వయ్యార్ చెప్పులు లేకుండానే ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి ప్రయాణిస్తూ దక్షిణ భారతదేశం అంతా పర్యటించారని చాలామంది చెబుతారు.
•ఆమె రైతులతో, వారి కుటుంబాలతో ఉన్నారు.
•అందరిలో ఉత్సాహాన్ని నింపే పాటల్ని రాశారు.

దేవుడు ఎక్కడ ఉన్నాడు?

అవ్వయ్యార్ ఓ పాత దేవాలయంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. శివుడి విగ్రహం వైపు ఆమె పాదాలు ఉంటాయి. దాంతో పార్వతీదేవికి ఆగ్రహం వస్తుంది. '' అంత అగౌరవంగా ఎలా ప్రవర్తిస్తావు!" అని ఆవిడ, అవ్వయ్యార్ ను మందలిస్తుంది. అవ్వయ్యార్ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. తర్వాత ఇలా అంటుంది, ''నన్ను క్షమించు అమ్మా. అసలు దేవుడు ఎక్కడ లేడో చెప్పండి, నా కాళ్లు అటువైపు పెట్టుకుంటాను.''

పార్వతిదేవి నవ్వుతుంది. '' నువ్వు చెప్పింది నిజమే. దేవుడు అన్ని చోట్లా ఉన్నాడు!" అంటుంది.

సేకరణ: నేషనల్ జియోగ్రఫి, జెఎస్ టీఓఆర్ వికీపిడియా

గీత ధర్మరాజన్ తమిళనాడులోని, తంజావూరు జిల్లాకు చెందినవారు. బాలల సాహిత్యం రాసే రచయిత. 1988లో కథను ప్రారంభించారు. ఆమె ఎన్నో అవార్డుల గెల్చుకున్నారు. సాహిత్యం, విద్యారంగాల్లో ఆమె చేస్తున్న కృషికి పద్మశ్రీ పురస్కారం దక్కింది.

కేరళలోని నాగపూజ అనే గ్రామంలో పెరిగారు మురళి నాగపూజ. చినప్పటి నుంచి ఇంటి చుట్టుపక్కల ఉండే పచ్చని పర్యావరణాన్ని బాగా ఇష్టపడేవారు. కాబట్టే మురళి చిత్రాలో ఎక్కువ పచ్చదనం ఉంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

## KATHA

కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాయ సంస్థ(www.katha.org). ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం.

"భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం." **నయోకీ షినోహర్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్**

"ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ." **చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్**

" పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది." **– టైమ్ ఔట్**

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది" **– పేపర్ టైగర్స్**

పిల్లల కోసం ఈ పద్యాన్ని ఇంగ్లీష్ లోకి అనువాదం చేశారు గీతా ధర్మరాజన్.

ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించారు
కాపీరైట్ © కథ, 2020, 2021
అనువాద కాపీరైట్ © గీత ధర్మరాజన్
చిత్రాలు కాపీ రైటింగ్ © మురళీ నాగపూజ
ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్,
న్యూ ఢిల్లీ 110017
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

మా లక్ష్యం: ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదగా సాగాలి! లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్లు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది. పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాల ఇస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్లు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.
ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ల జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.




## ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు

సరదాగా, అర్థవంతంగా చదవడం



































బ్లూ సిరీస్ లో




**FOR OUR BOOKS**

www.books.katha.org

"[కథ]... భారతదేశ ప్రచురణ రంగలో ఒక ప్రత్యేకమైన, అరుదైన అడుగు."

-ది ఐకానిక్ ఎకనమిక్ టైమ్స్

కథ బాలల కోసం

కథ పుస్తకం

ISBN 978-93-88284-81-3

9 789388 284813

www.katha.org

` xxx